
K.A.S. ప్రొడక్షన్స్ సమర్పించు
B.V.N. ప్రొడక్షన్స్ వారి
పాతాళ
భైరవుడు
(తెలుగు)
నిర్మాతలు
కె. ఆంజనేయులు
కె. సత్యనారాయణ

పాపాలభైరవుడు

(కథా సంగ్రహము)

దురాశ దుఃఖానికి చేటన్న పరమసత్యానికి- ఉత్తమ సింహ మహారాజూ, పాపాలభైరవుల చరిత్రలే ప్రబల నిదర్శనాలు. దివ్యశక్తిగల రత్నాన్ని పొంది లోకానికి ఏకచ్ఛత్రాధిపతి కావాలన్న పేరాశకు దాసుడై ఉత్తముడు తన రాజ్యాన్ని పోగొట్టుకోవడమే కాక, తనకూ తన సతీ సుతులకూ ప్రాణాపాయం తెచ్చుకున్నాడు. విశ్వాస పాత్రుడైన మంత్రి సహాయంవల్ల రాణి కల్పవల్లీ, బిడ్డలు జయవీరుడూ తిలకవతీ రహస్య మార్గాన తప్పించుకొని కోటిలింగపురానికి పారిపోయి అక్కడ బలవర్ధనుడనే రాజ సేవకుడింట్లో తల దాచుకున్నారు.

ఉత్తమసింహ మహారాజు యొక్క గురువు దగ్గర భైరవుడనే శిష్యుడున్నాడు. ఈ భైరవుడు అమిత దురాశా పరుడూ, వంచకుడూ. దివ్య మహిమలుగల ఆ రత్నాన్ని తాను చేజిక్కించుకోవాలని భైరవుడుకుట్రచేశాడు. ఆ రత్నాన్ని పొందటానికి పురుష సంపర్కం ఎరగని పద్దెనిమిది సంవత్సరాల యువతి ఒక సాధనం. అందుకని భైరవుడు ఉత్తముని మేనకోడలు కమల అనే అనాయక బాలికను ఎత్తుకుపోయి వయసు వచ్చేవరకూ తన అధీనంలో ఉంచ

టానికని ఆమెను పాముగా మార్చేశాడు. ఆమెను పూర్తిగా తన ఆధీనంలో పెట్టుకోడానికి అతనివద్ద ఒక మంత్రదండమూ ఒక ఉంగరమూ ఉన్నాయి. లోకంఅంటే ఏమిటో తెలియకుండా కమల అక్కడ పద్ధెనిమిదేళ్ళపాటు పామురూపాన పడివుండి, భైరవుడి చేత కన్యగా మార్చబడ్డది. ఆమెకు 'నందిని' అని నామకరణం చేశాడు భైరవుడు.

ఇక్కడ ఇలావుండగా అక్కడ బలవర్ధనిడింట జయవీరుడూ, తిలకవతీ పెరిగి పెద్దవాళ్లయ్యారు. వీళ్ళను గురించి ఆచూకీ తియ్యాలని నందినిని వెంట వేసుకుని భైరవుడు దేశాటనం బయల్దేరగా, ఒకచోట తిలకవతి వల్ల రాణియొక్క ఆచూకీ తెలుస్తుంది, తిలకం సౌందర్యానికి ముగ్ధుడైన భైరవుడామెను మాయోపాయంవల్ల తన రహస్యగుహకు ఎత్తుకుపోతాడు. గోరుచుట్టుపై రోకటిపోటులా వచ్చిన ఈ దురదృష్టానికి కృంగిపోతున్న రాణీని జయవీరుడు ఓదార్చి తన చెల్లెల్ని రక్షించుటయేకాక, తనతండ్రి జాడకూడా కనిపెట్టి శత్రునిర్మూలనం గావించి వస్తానని ప్రతిజ్ఞపట్టి తన మిత్రుడు శూరపులితో బాటు బయలు దేరుతాడు.

ఇక్కడ మహారాజునూ మంత్రి సత్యనాథుడినీ హత్య చెయ్యమని భైరవుడు తన అనుచరులకు ఆజ్ఞ ఇచ్చాడు. నందిని, తిలకాన్ని భైరవుడి చెరనుంచి విడిపిస్తుంది. ఇంటికి

పోతున్న తిలకాన్ని ఒక అపాయ పరిస్థితినుంచి చిత్రసేనుడు అనే యువకుడు కాపాడుతాడు. ఆచిత్రసేనుడు ఎవరో కాదు మంత్రి సత్యనాథుని కుమారుడూ, ప్రస్తుత ఉత్తమపురి సైన్యాధిపతీ! చిత్రసేనుడికీ తిలకానికీ మధ్య మధుర ప్రణయం ఏర్పడింది. తానెవరో చిత్రసేనుడు రాణిద్వారా తెలుసుకుంటాడు. కాని-విధి ఎదురుతిరిగింది, తిలకం మళ్ళీ భైరవుడికై వశమైంది!

తిలకాన్ని వెతుకుతున్న జయవీరుడికి నందిని పరిచయమూ పరిచయంతోపాటూ వారిద్దరి మధ్యా ప్రణయమూ ఏర్పడుతాయి. ఐతే మంత్రశక్తివల్ల మదించిన భైరవుడు నందినిని మళ్ళీ పాముగా మార్చివేస్తాడు.

భైరవుడు చంపమని ఆజ్ఞాపించిన ఉత్తమసింహుడు ఏమయ్యాడు?

జయవీరుడు తన ప్రతిజ్ఞను ఎలా పాలించగలిగాడు?

నందిని, తిలకం, భైరవుని బారినుంచి ఎలా బయటపడ్డారు?

యువరాజైన జయవీరుని తిరిగి సింహాసనాసీనుడిని చెయ్యడానికి చిత్రసేనుడు పన్నిన పన్నాగం ఏమిటి?

అన్నీ "పాతాళభైరవుడు" చిత్రంలో చూసి తెలుసుకోండి!

పాటలు

★

1. పాట   రచన : వడ్డాది   పాడినవారు : స్వర్ణలత, అండ్ రామం.

చిందాలి కన్నె అందాలే
మందార మాల నీ అందాలె ||చిందా||
గరళపు సారమె ఆరూపే ఎద
చల్లని వెన్నెల ఆ చూపే
బంగారు మొలకా సింగారి చిలుకా
మానాగ చరితమె గాంచు మిక ||చిందా||
మాంత్రిక మాయలు మదిచూపి పలు
తాంత్రిక యంత్రములను చూపి
నిను మోసగింపం
నీమాతకాతాం
ఆశించి తామసమే ||చిందా||

2. పాట   రచన : వడ్డాది   పాడినవారు : లీల

సింగారీ... నేనేరా
అందం చిందే సుందరిరా
రాగాలా...మోహినిరా...ఆడింధిరా... ||సింగా||
కమ్మని పాటల ఎదపై జల్లెను పన్నీరు, చిన్నది
రమ్మని వలచిన నరులకె జీవితం అన్నారూ
వృత్తములీ మగవారు నన్నే
కోరి వలచిన వారూ ||సింగా||

మనసే స్వర్గం వయసే మధురం అన్నారు వహో!
వీరలు మాకై పోరాడీ యీవిధి
ప్రేమంతా చూపించెదరే ॥సింగా॥

ఎగిరే మేఘము
కన్నెల హృదయము అన్నారు
అనురాగపు జల్లొలికించు నెవరికో అన్నారు
ఆశలచే వెత చెందిరయానన్న
యీ మగవారూ వలచిరయా! వారు ॥సింగా॥

3. పాట : రచన : వద్దాది పాడినవారు : వైదేహి.

ఇది రహస్యము రహస్యము వూహాతీతము
చెలియా నూటికి పల్కు
నవరంజితమే పరికించ వేకనీ నే
కౌనుక లూసగా దనీరు ॥ఇదర వా॥

ప్రశ్న:— వింతగు బ్రతుకులు మోసము
విను చెలియా మాయా మంత్రమునీ
తెల్లవి నల్లవి ఈ లోకమ్ముగను
ఎల్లర నాత్రుత పరచునవి ఏంబావం?
జవా:— సుఖ దుఃఖం
ప్రశ్న:— చూపులే మదని తూపులై మెరయు
చిన్నారి చెలయా కవులదేమనిరి?
జవా:— పూల శరం
ప్రశ్న:— కంటినే మెలగు కలికికే వెలుగు
కలికి యేవిధి వెల సినన్నూ?
జవా:— సొంపూ

ప్రశ్న:— కలికి రాగాల తళుకు కిరణాల
ఆవనికే వెలుగు యెవడే అబలుడు?

జవా — నీకు తెలియదా...చంద్రుడు

ప్రశ్న:— లీలారమణుడే కొక్కురకో కడు
అనురాగమునిడు కొక్కురకో విరి
తూపుల నొంచెడి వాడే

జవా:— రతిరాజే

ప్రశ్న:— తీగమీద యో యువతీ

జవా:— పువ్వు

ప్రశ్న:— పూలమీద ఓఘనుడు?

జవా:— అళిరాజు

ప్రశ్న:— శౌర్యమెల్ల కనుపించగవాడూ
గోచిన ధనమే దౌను?

జవా:— తేనె...

4. పాట   రచన : వరప్రసాదరావు   పాడినవారు: లీల

మరితూపుల నే ఆపు మారా... నేడు
మురిపాలే తేరా...రాగా...రాగా
ప్రియుని కోసము కనులాడే...సుమ
మదమని వేడే మదిపాడే
మారవీరుడు రాడా...మరి...నా
వాలారు రాగాల సొంపు...కనగ ||మరి||

తెలుసే...తెలుసే...
చూడనొచ్చాడు చిన్నారి చెలినే
చేర నొచ్చాడు అందాల గనినే
వరకీరా...ఊ...ఊ...ఊ...కనరారా

మదినీమనే ఏలెరాజా
మోహమున తేలి సోల ముదమారా
నేడు మోహం ఎదనేపు సమయమే
ఈ రాగాల బాధ తాళజాలనే
కన్నెహంస పోలువా నాట్యమందే
అమృతము చిందు కురియు కనగ ॥మరి॥

5. పాట రచన : వడ్డాది పాడినవారు : రాణి, అప్పారావు.

పురు:— కన్ను కన్ను ఒకటాయే
నీతో బాధలు రెండాయె
స్త్రీ:— కాలం కలసి కోర్కెలు పండిన
లెక్కకు మూడాయె ॥కన్ను॥
పురు:— చల్లకు చేరి ముంతను దాచి
అల్లరి చేయకుమా
స్త్రీ:— అది కాదననే కన్నెపిల్లల టక్కరి
కథలే వింటమిగా
పురు:— కథమాట ఇకమాని
వయసంతా పోనీకుమా ॥కన్ను॥
స్త్రీ:— వలరాజు మేటి సూరుడై
మనమీద దూకెను ధీరుడై
పురు:— హృదయాల నొంచి మోహానముంచి
మురిసి పొంగుచు పాడునే
పురు:— వలపుమీరితే ఆశ
స్త్రీ:— ఆశమీరితే తంటా
ఇద్దరు:— కయ్యాలుమాని ఒకటై యిరువురు
రాగాలు పాడుదము

పురు:— తనివి తీరగా ఆడనా
చిన్నారి హృదయం ఝల్లనా
స్త్రీ:— హాయిగ పాడి సరసములాడి
కన్నెమనసులో వాలనా
పురు:— వలపు బాటలను జనరు
స్త్రీ:— వచ్చిన కార్యపు యోచన విడరు
ఇద్దరు:— వలసిన పనులు యీడేరినచో
కళ్యాణ మానిక మనకూ హాయిగ
కళ్యాణ మానిక మనకు ||కన్న||

6. పాట రచన : వరప్రసాదరావు
పాడినవారు : ఘంటసాల, లీల

నా ఆశ నేడు రాగంబు పాడు
అనురాగ పవనం హృదయాన ఆడు
నా ఆశ నేడు రాగంబు పాడు
అనురాగ పవనం హృదయాన ఆడు
వాసంతమందు విరజాజి మీద
మధుతేనె గ్రోలి అల తేటి వ్రాలు
వాసంతమందు విరజాజి మీద
మధుతేనె గ్రోల అల తేటి వ్రాలు
నా ఆశ నేడు ఈడేరును
ఊగాడు మేఘం శిఖరాన వంగి
మేఘాలు గాంచి గిరిరాజు పొంగే
ఊగాడు మేఘం శిఖరాన వంగే
మేఘాలుగాంచి గిరిరాజు పొంగే

రాగాలు తేల్ప దరిచేరవే
నామదిపాడే ప్రేమవీణమీటే
ఆనందం చూపగ నిన్నువేడే
బాణాలు వేప్రు ఆమరుడే

సుందరము నీదుమోము
మది నీమరాగామృతమే
చెలిపాటగా నామృతమే
ముదంబీయ రావా

నామదిపాడే ప్రేమవీణ మీటే
ఆనందం చూపగ నిన్నువేడే
బాణాలువేసి వేప్రుఆమరుడే

7. పాట రచన : వరప్రసాదరావు పాడినవారు : పి. సుశీల

పూబాణం రూపం సౌశీలం చూడ
దైవసమానం మానినికే
సంసారిణికే... సంసారిణికే...

కన ||పూబాణం...||

మానం ప్రధానం మరువగరాదూ
మరియాద స్త్రీ కందమే ఆ... ఆ...
నాసఖు సోదరునే గాచుటచేతే
నారాజు ఈరోజు ఋణపడెనే

కన ||పూబా||

ఆశవాదాలే అంతయునేలే
ఈలోకం మోసాలకే ఆ... ఆ...
దేవుని పాదములే ఆపద కాచిబ్రోచు
గుహావాసం ఏనాడో ఇకతీరో...

కన ||పూబాణ||

8 పాట

రచన : వరప్రసాదరావు

పాడినవారు : పి. బి. శ్రీనివాస్, పి. సుశీల

కవితయు నీవేనా
గానము నీవేనా
కవితము పాడీ కౌగిలివీడి
ఎదసాడు ప్రేమసీమ

రతిపతి నీవేనా
రాగము నీవేనా
విడబడలేము ఒకటైనాము
రతిపోలె వున్నదానా

మకరందమే నీసుఖచందమే చేరి
మదికోరికే నిండ విందీయుమా

మరులందమే కంటి మధుగానమే వింటి
మురిపాల నదియందు పయనింతుమా

తొలిఆశ నెరవేర మది చేరుమా
ఈరోజు చెలిఆశ నెరవేర్చుమా

ఇక పోదుమా ......
ఇది కని పోదుమా......

విరిపానుపే పూలతోరణమే రూపు
మనసందు కనులందు దాగాడునే

చిరువానలో తేలినెమలాడెను ఆ
మరుతూపు కనులందు మదితాకెనే

అనురాగ లతగూడి తరువాడెనే
కనులార అదిచూచి అలమ్రోగెనే

ఇక పోదుమా......
ఇంపు కనిపోదుమా......
ఆ...... ఆ...... ఆ......

❊ తారాగణం ❊

అంజలీదేవి, దేవిక, సంధ్య, బాలాజీ, వీరప్ప
నంబియార్, రాజగోపాల్, రాజకుమారి.

ప్లే బాక్

ఘంటసాల, పి. బి. శ్రీనివాస్, కె. అప్పారావు,
సుశీల, పి. లీల, రాణి అండ్ స్వర్ణలత.

టెక్నీషియన్సు

మాటలు	...	పి. పద్మరాజు
పాటలు	...	వడ్డాది; వరప్రసాదరావు.
సంగీతం	...	పామర్తి
ఎడిటింగ్	...	బి. గోపాలరావు
రికార్డింగ్	...	ఎ. తిరునారాయణ
		ఎం. పి. సుబ్బయ్య

డైరక్షన్ & ఫొటోగ్రఫీ : **జి. ఆర్. నాదన్**

స్టూడియో : ఎ. వి. యమ్., జయంతి

నిర్మాతలు : **కె. ఆంజనేయులు**
కె. సత్యనారాయణ

కాంతి ప్రెస్, విజయవాడ-2.